# ఆటిజం రుగ్మత బాధితులను అక్కున చేర్చుకుందాం !

## (02 ఏప్రిల్ "ప్రపంచ ఆటిజం అవగాహన దినం" సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా ఆటిజం (మందబుద్ధి) సమస్యలతో వయస్సుకు తగిన మానసిక ఎదుగుదల కాకపోవడంతో ఆ పిల్లలు తమ జీవితాలను దయనీయంగా గడుపుతు న్నారు. ఆటిజం రుగ్మత కలిగిన అభాగ్యులకు సంఘీభావం గా విశ్వ మానవాళి ఏకమై ప్రతి ఏట 02 ఏప్రిల్ రోజున "ప్రపంచ ఆటిజం అవగాహన దినం (వరల్డ్ ఆటిజం అవేర్‌నెస్ డే)" పాటించుట గత 17 ఏండ్లుగా జరుగుతున్నది. జన్యుపరమైన కారణాలు, గర్భధారణ సమయంలో ఇన్ఫెక్షన్/తీవ్ర ఉద్వేగం పాలుకావడం, మెదడు సరిగా పెరగకపోవడం, నెలలు నిండని శిశు జననాలు, పిల్లలతో తల్లితండ్రులు నాణ్యమైన సమయాన్ని గడపకపోవడం వంటి కారణాలతో ఆటిజం రుగ్మత కనిపిస్తుంది.

ఆటిజం స్పెక్ట్రల్ డిసీర్డర్ (ఏఎస్‌డి) లక్షణాలు:

శారీరక సమగ్రాభివృద్ధి లోపం కారణంగా సామాజిక, కమ్యూనికేషన్, ప్రవర్తన సమస్యల రుగ్మత కలగడాన్ని "ఆటిజం స్పెక్ట్రల్ డిసార్డర్ (ఏఎస్‌డి)" అని వర్గీకరిస్తారు. ఏఎస్‌డి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు సామాజిక ఏకీకరణ సమస్యలు, మానవ సంబంధాల్లో ఇబ్బందులు, సంభాషణా లోపాలు/సంభాషణను కొనసాగించడంలో ఇబ్బందులు, మాటల్ని రిపీట్ చేయడం, మూర్ఛ, నేరుగా కళ్ళలోకి చూడకపోవడం, శబ్దాలను పట్టించుకోకపోవడం, పిలిచినా పలకకపోవడం, చేసిన పనులనే తృమల్లీ మల్లీ చేయడం, స్పష్టంగా మాట్లాడకపోవడం, బాడీ లాగ్వేజ్‌లో లోపాలు, అసాధారణ ప్రవర్తనలు, ఇంద్రియ వినియోగాల్లో సున్నితత్వాలు, పరిమిత ఇష్టాయిష్టాలు, నిరాశ, ఆందోళన, ఒంటరితనాన్ని ఇష్టపడడం, నేర్చుకోవడంలో కష్టాలు, వినికిడి లోపాలు, హైపర్‌ఆక్టివిటి, గాయాలు తగిలినా పట్టించుకోకపోవడం, అకారణంగా ఏడ్వడం, ఎవరినీ పట్టించుకోకపోవడం లాంటి పలు ఇబ్బందులను ఏదుర్కొంటారు.

### ఆటిజం రుగ్మత చికిత్స మార్గాలు:

ఆటిజం లేదా మందబుద్ధి ఓ అరుదైన జీవితకాల నాడీ సంబంధ రుగ్మత. ప్రతి వంద మందిలో ఒక్కరికి ఆటిజం రావచ్చు. మూడేళ్ల వయస్సుకు ముందే ఆటిజం లక్షణాలు కనిపించడం జరుగుతుంది. తొలి దశలో నిర్ధారణ జరిగితే సరైన వైద్య చికిత్సతో నైపుణ్యాలు/ప్రవర్తన సమస్యలను కట్టడి చేస్తూ స్వతంత్రంగా జీవించగల స్థితికి తీసుకురావచ్చని గమనించాలి. ఆటిజం రుగ్మతలతో సతమతమవుతున్న వారిలో కొన్ని ప్రత్యేక లక్షణాలు కూడా బయట పడతాయని తెలుసుకోవాలి. ఆటిజం పట్ల సంపూర్ణ అవహగాహన కలిగించడం, ఒంటరితనాన్ని తగ్గిస్తూ సమాజంతో కలిసి పోవడం, ఆటిజం పట్ల అపోహలను ఎదిరించడం, ఆటిజం రోగుల మానవ హక్కులను కాపాడడం, వారిలో ఉన్న ప్రత్యేక గుణాలను/బలాలను గుర్తించి ప్రోత్సహించడం జరగాలి. ప్రపంచ ఆటిజం అవగాహన దినం – 2024 నినాదంగా "బతకడం నుంచి అభివృద్ధి దిశగా నడవడం (మూవింగ్ ఫ్రమ్ సర్వైవింగ్ టు థ్రైవింగ్)" అనబడే అంశాన్ని తీసుకొని ఆ వర్గం అభాగ్యుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి కార్యాచరణ రూపొందించాలి. ఆటిజమ్ రుగ్మతను తొలి దశలో గుర్తించడం, పోషకాహారాన్ని అందించడం, తల్లితండ్రులు ఆటిజం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండడం, వైద్య చికిత్సను కొనసాగించడం, నాణ్యమైన విద్యను అందించడం, ఉద్యోగ ఉపాధులను కల్పించడం, మానసిక ఆరోగ్యానికి ఊతం ఇవ్వడం, ఆటిజం బాలలకు ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పడం నిరంతరం జరగాలి. ఆటిజం రుగ్మతకు చికిత్సగా స్పీచ్ థెరపి, ప్రవర్తన విశ్లేషణ, అక్కుపేషనల్ థెరపి, సోషల్ స్కిల్ ట్రేనింగ్, మెడికేషన్ పద్ధతులు పాటించాలి.

ఆటిజం సమస్య తీవ్రతను ఐరాస గుర్తించి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలైన ఎస్‌డిజి–3 (ఆరోగ్యం– సంక్షేమం), ఎస్‌డిజి–4 (నాణ్యమైన విద్య), ఎస్‌డిజి–8 (ఉద్యోగ ఉపాధుల కల్పన ద్వారా ఆర్థికాభివృద్ధి), ఎస్‌డిజి–10 (అసమానతల తగ్గింపు)లను ప్రవేశపెట్టడం మనకు తెలుసు. ఆటిజం నిర్ధారణ అయితే కొన్ని ప్రత్యేక ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, నైపుణ్యాలను మెరుగు పరచడం, వైద్యుల సలహా మేరకు చికిత్సను కొనసాగించడం లాంటి చర్యలు తీసుకుంటూ ఈ సమస్య నుంచి మన పిల్లలను కాపాడుకుందాం, ఆటిజం లేని భారతాన్ని నిర్మించుకుందాం.



డా|| బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి

## –అదనపు కలెక్టర్ (రెవెన్యూ )వేంకటేశ్వర్లు

మెదక్, ఏప్రిల్ 1:(నేటినిజం ప్రతినిధి):కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలిధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలిజిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు( రెవెన్యూ) అధికారులను ఆదేశించారు. రబీ సీజన్ (2023–24) ధాన్యం కొనుగోళ్ల సజావుగా నిర్వహించాలన్నారు . హవేలీ ఘనపూర్ మండలంలోని కొత్తపల్లి ,రాజాపేట ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా టెంట్లు, తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ తూకం చేయవద్దని ఆయన స్పష్టం చేశారు. మద్దతు ధరకే విక్రయించాలిరైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని,నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూకేంద్రాలకు తరలించాలని సూచించారు. నిబంధనల మేరకు రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు టోకెన్లు ఇవ్వాలని, దాని ప్రకారం కొనుగోళ్లు చేయాలని సూచించారు. ఈ సారి ఐరిన్ యంత్రాలు కూడా పంపిస్తామని, ధాన్యం కొనుగోలు చేసినప్పుడు రైతు ఐరిస్ కూడా తీసుకోవాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని, రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులు కొనుగోళ్లు నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. అందుబాటులో పరికరాలుజిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని అదనపు వెంకటేశ్వర్లు వెల్లడించారు.టార్పాలిన్లు ,తూకం వేసే యంత్రాలు ప్యాడీ క్లీనర్లు, తేమ శాతం చూసే మెషిన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి , మెదక్ చే జారీ చేయనైనది.

# ఐపీఎల్ ఫ్రాంచైజీలతో 16న బీసీసీఐ కీలక సమావేశం..

## – మెగా వేలంపై ప్రత్యేక చర్చ..!

న్యూ డిల్లీ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఎఖఒ) 2024 సీజన్ మొదలవగా.. ఇప్పటి వరకు 13 మ్యాచులు ముగిశాయి. టోర్నీలో పాల్గొన్న పది ఫ్రాంచైజీల యాజమానులతో భారత క్రికెట్ నియంత్రణ మండలి (ఃఅఅఎ) ప్రత్యేక సమావేశానికి పిలుపునిచ్చింది. ఈ సమావేశం ఈ నెల 16న అహ్మదాబాద్‌లో జరుగనున్నది. అదే రోజు నరేంద్ర మోదీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ ? గుజరాత్ టైటన్స్ మధ్య మ్యాచ్ జరుగనున్నది. ఈ సమావేశానికి ఐపీఎల్ జట్ల యజమానులతో పాటు సీఈఓలు, ఆపరేషనల్ బృందాలను సైతం సమావేశానికి పిలిచే అవకాశం ఉందని సమాచారం.కీలక సమావేశానికి బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా, ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ సింగ్ ధుమాల్ సైతం హాజరవనున్నారు. సమావేశానికి ఐపీఎల్ సీఈవో హేమాంగ్ అమిన్ ఆహ్వానం పంపినట్లు విశ్వసనీయ సమాచారం. మెగా వేలానికి ముందే పా సంబంధించి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే, ఫ్రాంచైజీలకు పంపిన ఆహ్వానంలో ఎజెండాను మాత్రం స్పష్టంగా వెల్లడించలేదు. హఠాత్తుగా ఏర్పాటు చేసిన సమావేశంలో.. వచ్చే ఏడాది జరుగనున్న మెగా వేలం జరుగనున్నది. ఇందుకు సంబంధించి బీసీసీఐ పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.ఐపీఎల్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే విషయంపై సైతం చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. వేలానికి ముందు ఆటగాళ్ల రిటైన్‌పై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. రిటైన్ విషయంలో జట్ల యాజమాన్యాల మధ్య భిన్నాభిప్రాయాలున్నాయి. రిటైన్ చేయాల్సిన ఆటగాళ్ల సంఖ్యపై ఏకాభిప్రాయం లేదు. ప్రస్తుతం ఈ విషయంలో వేలానికి ఓ ముందే నిర్ణయానికి రావాలని బీసీసీఐ భావిస్తున్నది. కొన్ని ఫ్రాంచైజీలు రిటైన్ ఆటగాళ్ల సంఖ్యను ఎనిమిదికి పెంచాలని కోరుతున్నారు. కొన్ని ఫ్రాంచైజీలు ఈ సంఖ్యను ఎనిమిదికి పెంచాలని కోరుతున్నాయి. అయితే, మరికొందరు దీన్ని వ్యతిరేకిస్తున్నాయి. అలాగే దాంతో పాటు సాలరీ క్యాప్‌పై చర్చించే అవకాశాలున్నాయి. గతేడాది జరిగిన మినీ వేలంలో రూ.100 కోట్లు పరిమితి కాగా.. ఈ సారి పెరుగుతుందని భావిస్తున్నారు.

# ప్రపంచ మేధాశక్తిలో పురుషులకు దీటుగా మహిళలు.. పట్నం సునీత మహేందర్ రెడ్డి

**-స్త్రీ శక్తి లేనిదే సమాజం ముందుకు సాగదు. రాగిడి లక్ష్మారెడ్డి.**

**-ప్రతి మగవారి విజయం వెనుక ఓ స్త్రీ ఉంటుంది ఈటెల జమున రాజేందర్.**

**-పద్మశాలీలకు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ వాటా కల్పించాలి. వనం దుశ్శాంతల.**

**-పద్మశాలీలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి ..బొమ్మ ప్రవల్లిక.**

మేడ్చల్,ఏప్రిల్ 1: (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ప్రపంచ మేధాశక్తిలో పురుష లకు దీటుగా మహిళాలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి పేర్కొన్నారు . మహిళలు పురుషులతో సమాన మని స్త్రీ శక్తి లేనిదే సమాజం ముందుకు సాగదని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.. ప్రతి మగవారి విజయం వెనుక ఓ స్త్రీ ఉంటుందని ప్రముఖ సంఘ సేవకురాలు ఈటెల జమున రాజేందర్ పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షురాలు బొమ్మ ప్రవల్లిక ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీలోని సువర్ణ కళ్యాణ వేదికలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ప్రముఖ సంఘ సేవకురాలు జమున రాజేందర్లు, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు వనం దుశ్శాంతల జాతీయరాజకీయ అధ్యక్షులు బోల్ల శివశంకర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందర్భంగా పద్మశాలి కుల దైవం మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మేధాశక్తిలో పురుషులకు దీటుగా మహిళా శక్తి మణులు దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. పద్మశాలి కుల బంధువులతో తనకు ఆత్మీయమైన అనుబంధం ఉందని పద్మశాలీల సంక్షేమానికి గతంలో కృషి చేశానని మళ్లీ ఎంపీగా గెలిస్తే పద్మశాలీల ప్రతి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా సిరి రాంకుమార్ చిన్నారి చేసిన నృత్యం అందరినీ అమితంగా ఆకట్టుకుంది మ్యూజికల్ చైర్స్ త్రో బాల్ కుషన్ గేమ్ పిరమిడ్ పలు ఆట పోటీలను నిర్వహించారు ఈ ఆట పోటీల్లో మహిళలు ఎంతో ఉత్సాహవంతంగా నృత్యాలు చేస్తూ. కేరింతలు వేస్తూ ఎంతో ఉత్సాహభరితంగా ఆట పోటీలలో పాల్గొన్నారు అనంతరం వివిధ అంశాల్లో ఆట పోటీల్లో గెలుపొందిన మహిళలకు వనం దుశ్శనీతల, వర్ణ లీలల ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేశారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో, కోశాధికారి మిరియాల విశ్వ రేఖ, ఉపాధ్యక్షులు బండారు లక్ష్మి, పోట్టపత్తిని అరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళ పద్మ దమ్మాయిగూడ మున్సిపాలిటీ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ టిపిసిసి జనరల్ సెక్రటరీ గోగుల సరిత,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మచ్చ వరలక్ష్మి,ఏ బ్లాక్ అధ్యక్షురాలు బద్దినేని అనంత లక్ష్మి నాగారం కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి ,దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాసరెడ్డి,, యూత్ అధ్యక్షులు మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వరిగంటి వెంకటేష్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన మండలి బుద్ధ ప్రసాద్ , నిమ్మక జయకృష్ణ



అమరావతి, ఏప్రిల్ 1:మాజీ ఉపసభాపతి, టీడీపీ సీనియర్ నేత మండలి బుద్ధప్రసాద్, పాలకొండ నియోజక వర్గానికి చెందిన నిమ్మక జయకృష్ణ లు నేడు జనసేన పార్టీలో చేరారు. పిఠాపురంలోని జనసేన కార్యాలయంలో నేడు వారిద్దరిని జనసేన అధినేత పవన్ కల్యాణ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మాజీ ఉపసభాపతి మాట్లాడుతూ.. అవనిగడ్డలో తనను నిలబడాలని పవన్ కోరారని తెలిపారు. చంద్రబాబు కూడా దీనికి మద్దతు ఇచ్చారన్నారు. తనకు టికెట్ ఖాయం అయిందని.. ఈరోజు అధికారికంగా తన పేరు ప్రకటిస్తారని వెల్లడించారు. ఐదేళ్లుగా ఏపీలో జరగని అరాచకం లేదని అన్నారు. వేలకోట్ల దోపిడీ జరిగిందని ఆరోపించారు. తెలుగు భాష అభివృద్ధికు తాము చేసిన కృషిని ఎన్నోసార్లు మెచ్చుకున్నారని తెలిపారు.

కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరఫున అవనిగడ్డ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలని మండలి బుద్ధప్రసాద్ భావించారు. అయితే టీడీపీ ? బీజేపీ పొత్తులో భాగంగా అవనిగడ్డ అసెంబ్లీ టికెట్ జనసేనకు కేటాయించారు. దీంతో మండలి బుద్ధ ప్రసాద్ టీడీపీకి గుడ్‌బై చెప్పేసి జనసేన పార్టీలో చేరారు. అలాగే పాలకొండలోనూ జనసేన పోటీ చేయనున్నది.. అయితే అక్కడ కూడా అభ్యర్థుల కొరత ఉండటంతో టిడిపి నేత నిమ్మల జయకృష్ణను నేడు జనసేనలో చేర్చుకున్నారు.. జయకృష్ణ పాలకొండ నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేయనున్నారు..

# పరిశ్రమలు తీసుకొస్తా.. ఉద్యోగాలు ఇస్తా - నారా లోకేష్



అమరావతి, ఏప్రిల్ 1:ప్రజా సేవచేయాలనే మంగళగిరి వచ్చా.. గత ఎన్నికల్లో ఓడిపోయినా ఐదేళ్లుగా ప్రజల వెన్నంటే ఉంటున్నా.. నేను చేసిన మంచిపనులు చూసి గెలిపించండి"అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాడేపల్లి శ్రీచక్ర అపార్ట్ వెంట్ వాసులతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? పదేళ్లపాటు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గానికి ఒక్క పనిచేయలేని ఎమ్మెల్యే ఆర్కే అసమర్థుడని, ఎన్నికలు రావడంతో నిన్న ఒక అపార్ట్ మెంటుకు వెళ్లి మంగళగిరి నియోజకవర్గానికి పరిశ్రమలు, ఐటీ సంస్థలు రావని అబద్ధాలు చెబుతున్నారని చెప్పారు. ఇంతకంటే సిగ్గుచేటైన విషయం మరేదైనా ఉంటుందా అని మండి పడ్డారు.

కాంటినెంటల్ కాఫీ, కోకోకోలా యూనిట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎన్నికల తర్వాత అధికారంలోకి రాగానే ఈ ప్రాంతానికి పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని లోకేష్ చెప్పారు. తాను ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు మంగళగిరి ఆటోనగర్ కి పరిశ్రమలు, ఐటీ సంస్థలు తీసుకువచ్చానని గుర్తు చేశారు. ఆదివారం టిడ్కో ఇళ్ల వద్ద ప్రచారానికి వెళ్లినప్పుడు అక్కడ ఐటీ పార్క్ లో ఏర్పాటు చేసిన ఐటీ పరిశ్రమల సముదాయంతో సెల్ఫీ ఛాలెంజ్ కూడా చేశానని చెప్పారు. ఆర్కే చేతగాని చర్యల కారణంగా మంగళగిరి యువత ఉద్యోగాలు, ఉపాధి కోసం హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వంలో మంగళగిరిని దక్షిణ భారత్?లోనే గోల్డ్ హబ్ గా చేసి 50వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం అని లోకేష్ వివరించారు.

### కూల్చివేతలకు పేటెంట్ జగన్, ఆర్కేలదే!

మంగళగిరిలో లోకేష్ గెలిస్తే ఇళ్లు కూల్చేస్తారని దుష్ప్రచారం చేస్తున్నారని, కూల్చివేతలకు పేటెంట్? హక్కు జగన్, ఆళ్ల రామకృష్ణారెడ్డిలదే అని లోకేష్? ఎద్దేవా చేశారు. తాడేపల్లిలోని జగన్ ఇంటి వద్ద, ఆత్మకూరు, ఇప్పటంలో పేదల ఇళ్లు ఎవరు కూల్చారో చెప్పాలని ప్రశ్నించారు. వైసీపీ నాయకుల దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 25 ఏళ్లుగా రెండు కుటుంబాలకు అధికారం ఇచ్చారని, తాను చేసిన సేవా కార్యక్రమాల్లో 10 శాతం కూడా గెలిచినవారు చేయలేదని తెలిపారు. మంగళగిరిలో 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం అని చెప్పారు. ఎంపీ అభ్యర్థిగా పెమ్మసాని చంద్రశేఖర్ ను, మంగళగిరి ఎమ్మెల్యే గా తనను గెలిపిస్తే దేశంలోనే మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తయారు చేస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

### అపార్ట్ మెంట్ వాసుల విన్నపాలు

శ్రీచక్ర అపార్ట్ మెంట్ వాసులు సమస్యలను లోకేష్?కు వివరించారు. తమ ప్రాంతంలో రిక్రియేషన్ పార్కులు ఏర్పాటుచేయాలని, తాడేపల్లి పట్టణంలో పన్నులు హైదరాబాద్ లో కూడాలేవని, పన్నుల భారం తగ్గించాలని కోరారు. దేశరక్షణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన వారి ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. యువనేత లోకేష్ స్పందిస్తూ.. అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో గంజాయి ముఠాల ఆటకట్టిస్తాం. గంజాయిపై ఇప్పటికే ప్రధాని, హోంమంత్రికి లేఖ రాశామని.. బ్లాక్ డెవలప్ మెంట్ మోడల్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజి, రోడ్లు, తాగునీటి వసతి,పార్కులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో ఓడిన చోటే గెలిచి నన్ను విమర్శించే వారికి సమాధానం చెబుతానని లోకేష్ అన్నారు. జనసేన ఇన్ ఛార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ? అమరావతిని నాశనం చేయడం ద్వారా ఒకతరం భవిష్యత్ నాశనం అయిందని.. నేడు రాజధానిలో సెక్యూరిటీ ఆంక్షల మధ్య తిరగాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధి కోసం యువత పొరుగు రాష్ట్రాలకు తరలిపోతోందని, పెట్టుబడులు వచ్చే పరిస్థితులు లేవు అన్నారు. గత ఎన్నికల్లో ఓడినా లోకేష్ నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని సేవలందిస్తున్నారని చెప్పారు. బిడ్డల భవిష్యత్తు కోసం లోకేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# కాకతీయ తోరణం వరంగల్ జిల్లా ప్రజల ఆత్మగౌరవ ప్రతీక

**–రేవంత్ సర్కార్ కాకతీయ తోరణాన్ని ముట్టుకుంటే వరంగల్ జిల్లా అగ్నిగుండం – సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హెచ్చరించారు**

వరంగల్ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: సీఎం రేవంత్ సర్కార్ కాకతీయ తోరణాన్ని ముట్టుకుంటే వరంగల్ జిల్లా అగ్నిగుండం అవుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హెచ్చరించారు. కాకతీయ తోరణం వరంగల్ జిల్లా ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అని హరీశ్‌రావు పేర్కొన్నారు. వరంగల్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. వరంగల్‌లో వెయ్యి పడకల ఆస్పత్రికి ప్రారంభానికి సిద్ధంగా ఉంది. మహబూబాబాద్, జనగామ, ములుగు, నర్సంపేట, భూపాలపల్లికి మెడికల్ కాలేజీలు ఇచ్చింది కేసీఆర్ అని హరీశ్‌రావు గుర్తు చేశారు. అంతేకాకుండా వరంగల్ జిల్లాకు టెక్స్‌టైల్ పార్కు, వెటర్నరీ యూనివర్సిటీ ఇచ్చాం. ఇవాళ రేవంత్ తెలంగాణ చిహ్నంలోని కాకతీయ తోరణం తీసేస్తా అంటున్నాడు. కేసీఆర్ ఆనవాళు లేకుండా చేస్తామని అంటున్నాడు. కాకతీయ తోరణాన్ని ముట్టుకుంటే వరంగల్ జిల్లా అగ్ని గుండం అవుతుంది. కాకతీయ తోరణం వరంగల్ జిల్లా ప్రజల ఆత్మగౌరవ ప్రతీక. ఒక వేళ ఆ చిహ్నంలో కాకతీయ తోరణం తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ నామరూపాల్లేకుండా భూస్థాపితం చేస్తారు వరంగల్ జిల్లా ప్రజలు. రేవంత్ రెడ్డి ఏదో ఒక రకంగా కేసీఆర్ విూద అపవాదులు వేయాలని చూస్తున్నారు అని హరీశ్‌రావు తెలిపారు.

### ఈ వంద రోజుల్లో ఉద్దెర మాటలే తప్ప ఉద్ధరించింది ఏం లేదు..

కాంగ్రెస్ నాయకులు ఏదో ఉద్ధరిస్తారు అనుకున్నారు.. కానీ అన్నీ ఉద్దెర మాటలే అన్నది ప్రజలు గుర్తించారు. ఈ వంద రోజుల్లో ఉద్దెర మాటలే తప్ప ఉద్ధరించింది ఏం లేదు. అన్నీ ఫేక్, లీక్ వార్తలే. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. హామీలు అమలు కాలేదు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు కోపంగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజస్వరూపం ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతోంది. మనం ప్రజలకు వద్దకు వెళ్లి వివరించాలి. నిన్న కేసీఆర్‌కు అద్భుతమైన ప్రజాస్పందన లభించింది.


## జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక ఆహ్వానం

జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు
ఆచార్య జి.చెన్నకేశవరెడ్డి 80వ జన్మదిన సందర్భంగా
కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత
అంపశయ్య నవీన్‌గారికి పురస్కారం సగౌరవ సమర్పణ

కేంద్ర సాహిత్య అకాడమి పురస్కారం ప్రకటించిన సందర్భంగా ప్రసిద్ధ అనువాదకులు, కవి
శ్రీ ఎలనాగగారికి జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడి అభినందన సత్కారం

వేదిక : సమావేశ మందిరం, రవీంద్ర భారతి మొదటి అంతస్తు
తేది: 7 ఏప్రిల్ 2024: ఆదివారం, సమయం: మధ్యాహ్నం 2.00 గంటలకు

| | |
|---|---|
| అధ్యక్షులు: | డా|| అమ్మంగి వేణుగోపాల్ |
| | తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ తొలి పురస్కార గ్రహీత |
| ముఖ్యఅతిథి: | శ్రీమతి వాణీదేవి సురభి, ఎమ్.ఎల్.సి. |
| గౌరవ అతిథులు: | శ్రీ డి.కె.సమరసింహారెడ్డి, మాజీ మంత్రివర్యులు |
| | శ్రీ పి.వి. ప్రభాకరరావు, చైర్మన్, పీవీ గ్లోబల్ ఫౌండేషన్ |
| విశిష్ట అతిథులు | ఆచార్య వెలుదండ నిత్యానందరావు |
| | ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూర్వాధ్యక్షులు |
| | డా|| వై. రామకృష్ణారావు, సుప్రసిద్ధ విమర్శకులు, కవి |
| | ఆచార్య పి.లక్ష్మీనారాయణ, సుప్రసిద్ధ కవి |
| ఆత్మీయ అతిథులు | డా|| ఎం.కె.రాము, రసమయి అధ్యక్షులు |
| | శ్రీ ఎస్.టి.సురేందర్‌రావు, రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్, కళాశాల విద్య |
| | ఆచార్య ఎం.శంకర్‌రెడ్డి, మాజీ గ్రంథాలయాధికారి, పొ.శ్రీ.తెలుగు వి.వి. |
| | డా||నాళేశ్వరం శంకరం, కేంద్ర సాహిత్య అకాడమి సలహాసంఘ సభ్యులు |
| | శ్రీ కోట్ల వేంకటేశ్వరరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ పురస్కార గ్రహీత |
| | డా|| గంటా జలంధరరెడ్డి, తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి అధ్యక్షులు |
| | శ్రీ చీకోలు సుందరయ్య, సువిఖ్యాత జర్నలిస్టు, రచయిత |
| | శ్రీమతి అమ్మంగి కవితాస్వామి, 'ముందడుగు' కవయిత్రి |

అందరికీ మా సాదర ఆహ్వానం

సమావేశ సంధాన కర్త: డా|| సూర్యప్రకాశరావు రాయారావు, మొబైల్: 9441046839

# హుజురాబాద్ దళితులపై ఈటల రాజేందర్ అనుచరులు దాడి



హైదరాబాద్ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌లో మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అనుచరులు రెచ్చిపోయారు. ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన హుజురాబాద్ దళితులపై ఈటల రాజేందర్ అనుచరులు దాడి చేశారు. మీడియా సమావేశాన్ని అడ్డుకున్న వారిని అసభ్య పదజాలంతో దూషించారు. అంతేకాకుండా మీడియా ప్రతినిధుల పట్ల కూడా దురుసుగా ప్రవర్తించారు. మీడియా లోగోలను, కెమెరాలను ఈటల మద్దతుదారులు ధ్వంసం చేశారు. ప్రెస్ క్లబ్‌లోని ఫర్నీచర్‌ను పగులగొట్టి, భయభ్రాంతులకు గురి చేశారు. హుజురాబాద్ దళితులు భయపడి బయటకు వెళ్లిపోయారు. ఈటల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ ఆయన మద్దతుదారులు నినాదాలు చేశారు. ఈ దాడికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఈటల అనుచరులపై చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ దళితులు డిమాండ్ చేస్తున్నారు.

# కాకినాడ జిల్లాలో పేలిన ఆయిల్ ట్యాంకర్.. ఇద్దరి మృతి



అమరావతి, ఏప్రిల్ 1:ఖాళీగా ఉన్న ఆయిల్ ట్యాంకర్ పేలడంతో ఇద్దరు మృతిచెందిన ఘటన కాకినాడ జిల్లాలో చోటుచేసుకుంది. శంఖవరం మండలం కత్తిపూడి శివారుకు మరమ్మతుల కోసం దాన్ని తీసుకొచ్చారు. వెల్డింగ్ చేస్తుండగా ఒక్కసారిగా ట్యాంకర్ పేలింది.

ఈ ఘటనలో కత్తిపూడికి చెందిన కొచ్చెర్ల ప్రభాకర్ (38), బూరా సోమరాజు (39) మృతిచెందారు. స్థానికుల సమాచారంతో పోలీసుల ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. వేడి తీవ్రతకు ట్యాంకర్ పేలి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుల కుటుంబీకులు అక్కడికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు.

# వైసిపిలో మరో వికెట్ డౌన్ - చంద్రబాబుతో జంగా భేటీ..



అమరావతి, ఏప్రిల్ 1:ఏపీలో అధికార పార్టీ నుంచి వలసలు కంటిన్యూ అవుతున్నాయి. రోజుకో నేత కూటమిలోకి వెళ్లిపోతున్నారు. ఇప్పటికే చాలామంది వెళ్లిపోయారు? పోతున్నారు కూడా. ఈ జాబితాలోకి ఆ పార్టీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కూడా చేరిపోయారు. తాజాగా టీడీపీ అధినేత చంద్రబాబు తో ఆయన భేటీ అయ్యారు. పల్నాడుకు చెందిన వైసీపీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ఆయన కొడుకు కోటయ్య టీడీపీ అధినేత చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఆ పార్టీలో తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. అక్కడ ఉండలేనని, టీడీపీలో చేరేందుకు సిద్ధమేనని సంకేతాలు ఇచ్చారు. జంగా వెంట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఉన్నారు. రేపే మాపో గురజాలలో జరగనున్న ఎన్నికల శంఖారావం సభ వేదికగా అనుచరులతో కలిసి జంగా కృష్ణమూర్తి టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు.

ఇక అధికార వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి సోమవారం రాజీనామా చేశారు. ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వంతోపాటు ఆ రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్ష పదవికి సైతం ఆయన రాజీనామా చేసేశారు. ఆయన త్వరలో టీడీపీలో చేరనున్నారు. ఏప్రిల్ 5వ తేదీ లేకుంటే 6వ తేదీ పల్నాడు జిల్లాలో జరిగే కార్యక్రమంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పాల్గొనున్నారు. ఆయన సమక్షంలో జంగా కృష్ణమూర్తి టీడీపీలో చేరనున్నారు. మరోవైపు జంగా కృష్ణమూర్తి వర్గమంతా ముకుమ్మడిగా వైసీపీకి రాజీనామా చేసింది. వారు కూడా నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరనున్నారు.

# రైల్వే స్టేషన్‌లో తనిఖీలు.. 14 కిలోల గంజాయి స్వాధీనం..



హైదరాబాద్, ఏప్రిల్ 1: పార్లమెంటు ఎన్నికల సందర్భంగా వివిధ రైల్వేస్టేషన్‌లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం వికారాబాద్ రైల్వే పోలీసులు రైల్వే స్టేషన్‌లలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 14 కిలోల గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితులిద్దరిని రిమాండ్‌కు పంపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వివరించిన కఠిన చర్యలు తప్పవని రైల్వేపోలీసులు స్పష్టం చేశారు, ప్రధానంగా రైల్వేలో గంజే సరఫరా జరుగుతుందన్న సమాచారంతో వివిధ రైల్వే స్టేషన్‌లలో, రైళ్లలో తనిఖీలు నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు.

# ఆర్మూర్‌లో తెగిపోయిన నిజాంసాగర్ ప్రధాన కాలువ కట్ట

ఆర్మూర్ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో నిజాంసాగర్ కాలువ తెగిపోయింది. సోమవారం తెల్లవారుజామున పట్టణ కేంద్రంలో నిజాంసాగర్ ప్రధాన కాలువ కట్ట తెగిపోయింది. దీంతో కాలువను ఆనుకొని ఉన్న జర్నలిస్టు కాలనీలోకి నీరు వచ్చిచేరింది. మధ్యరాత్రి వేళ ఒక్కసారిగి నీరు ఇండ్లలోకి రావడంతో కాలనీవాసులు పరుగులు పెట్టారు. నీటి ప్రవాహానికి విద్యుత్ స్తంభాలు కింద పడిపోయాయి. దీంతో ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అయితే కాలువ తెగిపోవడానికి ఇరిగేషన్ అధికారుల నిరక్ష్యమే కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అధికారులు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# వెల్దుర్తిలో 76మంది వాలంటీర్ల రాజీనామా..

అమరావతి, ఏప్రిల్ 1:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పలువురు వాలంటీర్లు రాజీనామాలు చేస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి పట్టణంలో మూకుమ్మడిగా76 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవో శివశంకరప్పకు సమర్పించినట్లు తెలిపారు.

# సీఎం జగన్ గెలుపు కోసం.. వాలంటీర్ల రాజీనామా..

నెల్లూరు, ఏప్రిల్ 1 : జరగనున్న శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ గ్రామ వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండలం డమ్మాయి పాలెం గ్రామానికి చెందిన పది మంది వాలంటీర్లు వ్యక్తిగత కారణాలు చూపుతూ సోమవారం రాజీనామాలు చేయడం జరిగింది.

ఐదు సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అవ్వ తాతలకు పింఛన్లు పంపిణీ చేసిన గ్రామ వాలంటీర్లపై కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలు పెడుతూ ఎన్నికలకు దూరంగా ఉండాలని ఆదేశాలు ఇవ్వడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. తమ రాజీనామా లేఖలను గ్రామ సచివాలయం డిడిఓ రావుల వెంకటేశ్వర్లుకు సమర్పించారు. శాసనసభ ఎన్నికల్లో తాము ఇంటింటికి తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డి విజయానికి కృషి చేస్తామని గ్రామ వాలంటీర్లు మీడియాకు చెప్పడం జరిగింది. గ్రామ వాలంటీర్ల రాజీనామాలను ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని గ్రామ సచివాలయం ఉన్నతాధికారులు తెలియజేశారు.

# ఎమ్మెల్యే ఇచ్చింది నేనే -ఓడగొట్టేది నేనే

## - కడియంపై ఎర్రబెల్లి శపథం

హైదరాబాద్, ఏప్రిల్ 1: బీఆర్ఎస్‌ను వీడిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫైర్ అయ్యారు. టిడిపి ఉన్న సమయంలో కడియం శ్రీహరికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వటానికి ఎన్టీఆర్‌కు ఇష్టం లేకపోయినా బ్రతిమిలాడి ఇప్పించానని వెల్లడించారు.. అలాగే బిఆర్ఎస్‌లో చేరిన సమయంలో కూడా తానే ఆయనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చేలా చేశానని అన్నారు. మంత్రి పదవి వచ్చేలా చేసింది కూడా తానేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో శ్రీహరికి ఏం తక్కువ చేయలేదంటూ, డిప్యూటీ సీఎంగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ, ఎంపీగా అవకాశాలు ఇచ్చింది పార్టీయేనని పేర్కొన్నారు.

ఎన్నో అవకాశాలు కల్పించిన తల్లి లాంటి పార్టీకి బిడ్డ కోసం తీవ్ర ద్రోహం చేశారని మండిపడ్డారు. కష్ట కాలంలో పార్టీకి అండగా ఉండాల్సింది పోయి స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌లో చేరడం ఆయన వక్రబుద్ధికి నిదర్శనమన్నారు. ప్రతి ఎన్నికల్లో కడియం గెలుపునకు కృషి చేశానని, వచ్చే ఎన్నికల్లో కడియం శ్రీహరి ఓటమే లక్ష్యంగా పని చేస్తానని స్పష్టం చేశారు. ఇలాంటి అవకాశ వాదులకు ప్రజలు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# జైపాల్ పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న వైరా ఆత్మకమిటీ చైర్మన్

ఖమ్మం, ఏప్రిల్ 1:(నేటినిజం ప్రతినిధి): వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతగాని జైపాల్ పుట్టినరోజు వేడుక కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్ తినిపించి చైర్మన్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైరా నియోజకవర్గ ఆత్మకమిటి చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, నాయకులు కొనకంచి మోషే, జవ్వాజి నాగరాజు, పెరిక రామారావు, అన్సర్,జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా రెడీ - కడప బరిలోనే షర్మిల ..




అమరావతి, ఏప్రిల్ 1:ఏపీ రాజకీయాల్లో అసలు సిసలు హీట్ రాజుకుంది. ఏపీ సీఎం సోదరి వైఎస్ షర్మిల ఎన్నికల బరిలో నిలబడతారా? లేదా అనే మీమాంశకు తెరపడింది. కడపలో కాంగ్రెస్ బలం అంతంతేనని స్పష్టం చేసిన షర్మిల ఎట్టి పరిస్థితిలోనూ తన పురిటిగడ్డలో తన తండ్రి వారసత్వాన్ని చాటుకోవటానికి కడప బరిలో దిగుతున్నారు. వైసీపీ అభ్యర్థి అవినాష్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ తన అస్త్రాన్ని సంధిస్తోంది. వివేకానంద రెడ్డి తనయ డాక్టర్ సునీతకు ఇచ్చిన మాట ప్రకారం, తన సోదరుడు వైఎస్ జగన్ జమానాలో షర్మిలా పోటీకి దిగటం ఖాయమైంది. మేమంతా సిద్ధం బస్సు యాత్రకు బయలుదేరిన క్షణంలో సీఎం జగన్ తన తల్లి విజయమ్మ ఆశీర్వాదం తీసుకోగా.. వైఎస్ షర్మిలా కడప బరిలో పోటీ చేయకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేశారు. కానీ తాను ఇచ్చిన మాటకే షర్మిలా నిలబడ్డారు.

కాగా,వచ్చే సార్వత్రిక ఎన్నికలతో పాటు, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల జాబితాపై ఏపీ కాంగ్రెస్ కసరత్తు పూర్తిచేసింది. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్ సీఈసీ భేటీ ముగిసింది. అగ్రనేత సోనియా, కేసీ వేణు గోపాల్, ఇతర సీఈసీ సభ్యులు హాజరయ్యారు. ఏపీ నుంచి పీసీసీ చీఫ్ షర్మిలా, రఘువీరారెడ్డి, జెడి శీలం హాజరయ్యారు. 114 ఎమ్మెల్యే, 5 ఎంపీ అభ్యర్థులను ఖరారు చేశామని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల వెల్లడించారు. రేపు అభ్యర్థుల జాబితా విడుదల చేస్తామని తెలిపారు.

ఢిల్లీలో సోమవారం జరిగిన సీఈసీ సమావేశంలో ఏపీలో పోటీ చేసే అభ్యర్థులపై అదిష్టానం కసరత్తు చేసింది. . వైఎస్ షర్మిలను కడప పార్లమెంట్ అభ్యర్థిగా నియమిస్తూ ఏపీ కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ నిర్ణయం తీసుకుంది. రాజమండ్రి పార్లమెంట్ బరిలో గిడుగు రుద్రరాజు, బాపట్ల నుంచి జేడీ శీలం, విశాఖ పట్నం నుంచి సత్య రెడ్డి ఉండనున్నారు. కాకినాడ బరిలో మాజీ ఎంపీ పల్లం రాజు నిలవనున్నారు. తిరుపతి, నంద్యాల, అనంతపురం, గుంటూరు, విజయవాడ, అమలాపురం, కర్నూలు, అరకు ఎంపీ స్థానాలను పెండింగ్ లో ఉంచారు. . కమ్యూనిస్టులు, ఇతర ప్రతిపక్షాలకు సీట్ల కేటాయింపు నేపథ్యంలో కొన్ని స్థానాలను పక్కన పెట్టారు. 114 అసెంబ్లీ స్థానాల్లోనూ కొందరి పేర్లను అధిష్టానం ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇంకా 61 అసెంబ్లీ, 20 లోక్ సభ స్థానాల్లో అభ్యర్థులను పెండింగ్ లో ఉంచినట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి.

ఇది ఇలా ఉంటే , ఆదివారం రాత్రి ఢిల్లీలో కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్ మధుసూధన్ మిస్త్రీ నేతృత్వంలో జరిగిన సమావేశంలో లోక్‌సభ, అసెంబ్లీ అభ్యర్థుల తుది జాబితాపై చర్చించారు. ఇందులో స్క్రీనింగ్ కమిటీ సభ్యులు సూరజ్ హెగ్డే, షఫీ పరంబిల్‌లతో పాటు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మాణిక్కం ఠాగూర్, రఘువీరారెడ్డి, కొప్పుల రాజు పాల్గొన్నారు.

# మా సమస్యలపై స్పందించిన నాయకులకే మా మద్దతు

## -స్పష్టం చేసిన తెలంగాణ వంజరి సేవా సంఘం



హైదరాబాద్ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కొందరి కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, తమ కుల సమస్యలపై గలమెత్తిన పార్టీలకు నాయకులకు తమ మద్దతు ఇస్తామని తెలంగాణ వంజరి సేవా సంఘం ప్రకటించింది. ఈరోజు సికింద్రాబాద్ లో జరిగిన కార్యవర్గ సమావేశంలో, 75 సంవత్సరాలుగా పేదరికంలో కునారిల్లుతున్న వంజర్లకు ఎటువంటి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది దక్కలేదని, ఎస్టీలలో ఉన్న రిజర్వేషన్ తొలగించి బీసీ(డి ) జాబితాలో బలవంతంగా కలిపి వంజరుల పట్ల మరణ శాసనం లిఖించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయాన్ని సవరించడానికి, కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒకే దేశము– ఒకే ప్రజా– ఒకే చట్టం విధానాన్ని అవలంబిస్తామని ప్రకటించిందని అదే తరహాలో ఒకే కులం ఒకే రిజర్వేషన్ ఉండాలని మహారాష్ట్ర తరహా డీఎన్టి రిజర్వేషన్ వంజర్లకు దక్కాలని దేశవ్యాప్తంగా ఉన్న వంజరులకు ఒకే రిజర్వేషన్ విధానం అవలంబించాలని వారి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 17 బీసీ కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లుగానే వంజరి కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గ్రామాల్లో నిరుపేద జీవనం సాగిస్తున్న వంజర్లను ఆదుకోవడానికి ప్రత్యేక పథకం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. తమ సమస్యల పట్ల స్పందించిన నాయకులకు మాత్రమే తమ మద్దతు ఉంటుందని, ఈ విషయాన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత వంజరి సేవా సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సాల్వేరు కృష్ణ తెలంగాణ వంజరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎదుగని శంకర్ నారాయణ, ప్రధాన కార్యదర్శి దాత్రిక ధర్మరాజు, ఉపాధ్యక్షులు ఎదగని హరినాథ్, ఏమికే సూర్యనారాయణ,కార్యదర్శి దొరే గంగరాజు, నాయకులు కాలేరు సురేష్, వంజరి టుడే ఎడిటర్ కాలేరు రూపా జ్యోతి ఎదగను సాయి, రత్న మల్లు తదితరులు పాల్గొన్నారు

# ఒకే వేదిక మీదకు విశ్వబ్రాహ్మణ సేవా సంస్థలు

## - విశ్వబ్రాహ్మణ సేవా సంస్థల ఐక్యతా నినాదం

హైదరాబాద్ ఏప్రిల్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్న విశ్వబ్రాహ్మణ సేవా సంస్థలను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి, వారిని ఐక్యపరిచే లక్ష్యంతో, హైదరాబాద్ హనుమాన్ టెక్డి బిసి హాల్లో "విశ్వబ్రాహ్మణుల కీలక సమస్యల" పై జరిగిన 'రౌండ్ టేబుల్ సమావేశం' విజయవంతంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత జస్టిస్ బి చంద్రకుమార్ హైకోర్టు జడ్జి (అవిభాజ్య ఆంధ్రప్రదేశ్) మరియు సభాధ్యక్షులుగా బెంగళూరు నుంచి విచ్చేసిన డాక్టర్ కశ్యప్ దాకోజు వ్యవహరించారు. అమెరికా నుండి విచ్చేసిన వినోద్ కుకునూరు (వ్యవస్థాపకులు కవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ యూఎస్ఏ మరియు కమిటీ సభ్యులు గ్లోబల్ విశ్వకర్మ ఎన్ఆర్ఐ ఫౌండేషన్, మరియు వరప్రసాద్ గురజాపు గారు




(విశ్వకర్మ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా కమిటీ సభ్యులు) ఈ సమావేశం లో విశిష్ట అతిథులు గా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్ విద్యానిధి కి వినోద్ కుకునూరు లక్ష రూపాయల చెక్ విరాళంగా అందజేశారు. ప్రకాశం జిల్లా మార్టూరులో నిర్మిస్తున్న అమ్మ ఆశ్రమానికి విరాళంగా గౌరవ దాతల సహకారం తో వెస్సో ట్రస్ట్ తరఫున అధ్యక్షుడు బంగారు తాతారావు 30,366 రూపాయల చెక్ అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహించిన వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు విశ్వకర్మ ఫౌండేషన్ అధ్యక్షులు చింతాడ నరేంద్ర కుమార్, విశ్వంలో విలీనం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు పెంటా శ్రీనివాస చారి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విచ్చేసిన విశ్వబ్రాహ్మణ సేవా సంస్థల ప్రతినిధులకు, వారి సలహాదారులకు, గౌరవ దాతలకు, "సృజన కారులు" పక్షపత్రిక ఎడిటర్ కొత్తపల్లి సీతారామ్ ఆచార్య, నిర్వాహకులు నక్కా సుధాకర్, పాల్గొన్న గౌరవ అతిథులు అందరకూ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# దశదినకర్మకు హాజరైన వైరా ఆత్మకమిటీ చైర్మన్



ఖమ్మం, ఏప్రిల్ 1:(నేటినిజం ప్రతినిధి): ఏన్కూర్ మండలం నూకలంపాడు గ్రామంలో ఇటీవల ఆనారోగ్య కారణంగా మృతి చెందిన బండి పాపయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, నాయకులు నల్లమోతు లక్ష్మయ్య, కొనకంచి మోషే, పెద్దప్రోలు కోటేశ్వరరావు, పామర్తి నరసింహారావు, నరేష్, పెరిక రామారావు, గునిగంటి భద్రయ్య, తదితరులున్నారు.

# ప్లంబర్ కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

## -ఏఐటీయూసీ నాయకుడు కడారి రాములు



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 1:(నేటినిజం ప్రతినిధి): ప్లంబర్ కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు అన్నారు. వేములవాడ ప్లంబర్ సంఘంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన కార్మికులకు లేబర్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలని తెలిపారు. ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షలు ఇవ్వాలని, సహజ మరణానికి 50,0000 ఇవ్వాలని, మ్యారేజ్ కి లక్ష రూపాయలు, డెలివరీ ఖర్చు 50,000 ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వంలో టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో ధర్నాలు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్లంబర్ సంఘం నాయకులు ఉడుతల లింగయ్య, గంగన్న, రఫీక్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న మంత్రి కొండ సురేఖ



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 1:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి, నాయకులు కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, చిలుక రమేష్, ఇప్పపుల అజయ్, అన్నారం శ్రీనివాస్, పాత సత్యలక్ష్మి, పుల్కం రాజు, పులి రాంబాబు గౌడ్, ముప్పిడి శ్రీధర్, ముంజ ఉమెందర్, నాగుల రాము తదితరులు ఉన్నారు.

# ప్రజలు శాంతి యుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

## -డిఎస్పీ నాగేంద్ర చారీ

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 1:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండల పరిధిలో గల అన్ని




రాజకీయ పార్టీల నాయకులతో రానున్న పార్లమెంట్ ఎన్నికలపై డిఎస్పీ నాగేంద్ర చారీ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కల్పించినట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్బంగా వేములవాడ డిఎస్పీ నాగేంద్ర చారీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతీ ఒక్కరు ఎన్నికల నియమావళిని అనుసరించి ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు సహకరించాలని, గతంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు సహకరించిన విధంగా గానే రానున్న ఎన్నికలు కూడా సహకరించి ప్రతీ ఓటరు స్వచ్ఛందగా, నిర్భయంగా ఓటు వేయటంలో సహకరించాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో ఒకరిపై ఒకరు బేదాబిప్రాయాలకు పోకుండా సోషల్ మీడియా వేదికగా ఇతర పార్టీల గురించి కానీ, నాయకుల గురించి కానీ అభ్యంతరకర పోస్టులు పెట్టకూడదు అని, ప్రతీ ఒక్కరు చట్టానికి లోబడి, ఎన్నికల నియమావళిని పాటించాలి, చట్ట పరిధి దాటితే కేసులు నమోదు చేస్తామని, అని భవిష్యత్తులో ఇట్టి కేసుల వల్ల ఇబ్బందులకు గురి కావద్దు అని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్యాన్‌కి సౌండ్ ఎక్కువ.. గ్లాసుకి పదునెక్కువ - పవన్ కళ్యాణ్



అమరావతి, ఏప్రిల్ 1:పిఠాపురం- 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించబోతున్నాం. కూటమి అధికారంలోకి రాబోతోందని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలు జనసేన అభ్యర్థులతోపాటు కూటమి పోటీ చేసిన స్థానాల్లో మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. సోమవారం సాయంత్రం పిఠాపురం నియోజక వర్గానికి చెందిన పలువురు ప్రముఖులు జనసేన పార్టీలో చేరారు.

న్యాయవాదులు, ప్రముఖ వైద్యులు, వైసీపీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు, పలువురు ప్రముఖులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. సుమారు 100 మందికి పైగా పవన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “జనసేన పార్టీని అర్థం చేసుకుని బలోపేతం చేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు. ప్రతి ఒక్కరినీ సాదరంగా జనసేన కుటుంబలోకి ఆహ్వానిస్తున్నాం. పిఠాపురం నియోజకవర్గ ప్రజానీకం మొత్తాన్ని కలవాలన్న ఆశ ఉన్నప్పటికీ కొన్ని భద్రతాపరమైన కారణాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కిరాయి మూకలు సన్నటి బ్లేడులతో వచ్చి జనంలో కలసిపోయి మన మీద దాడులు చేస్తున్నారు. ప్రత్యర్థుల పన్నాగాలు గమనిస్తూ మనమంతా ముందుకు వెళ్లాలి. శ్రీపాద శ్రీవల్లభుడి సాక్షిగా, బంగారు పాపమ్మ దర్గా సాక్షిగా, బాప్టిస్ట్ చర్చి సాక్షిగా పిఠాపురం ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను.

నన్ను ఒక్కసారి గెలిపించమని భగవంతుడిని కోరితే పిఠాపురం పిలిచింది. ఆ తల్లి.. పురుహూతికా అమ్మ వారు అనుమతి ఇస్తే ఇక్కడే ఏదో ఒక గ్రామంలో ఇల్లు తీసుకుంటాను. అందర్నీ ప్రత్యేకించి కలుస్తాను. ప్రతి ఒక్కరి సమస్యలు తెలుసుకుంటాను. ఈ నియోజక వర్గ ప్రజలకి అందుబాటులో ఉంటాను. ఈ ప్రాంత సర్వతోముఖాభివృద్ధి బాధ్యత నాది అంటూ భరోసా ఇచ్చారు జన సేనాని.

పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది. అందుకు ఉదయ్ శ్రీనివాస్ నిదర్శనం. వచ్చే 25 సంవత్సరాల కాలంలో కొత్తతరం నాయకులు ముందుకు రావాలి. ఇప్పటి నుంచి నిలబడితేనే రేపటి రోజున నాయకులు తయారవుతారు. జనసేన పార్టీ నియోజకవర్గ స్థాయి నుంచి మండల, గ్రామ స్థాయి వరకు నాయకుల్ని తయారు చేస్తుంది. వైసీపీ ఫ్యాన్ కి సౌండ్ ఎక్కువ.. గాలి తక్కువ.. జనసేన గ్లాసుకి పదునెక్కువ అన్నారు.

# సన్న బ్లేడ్లు తీసుకొచ్చి నన్ను కట్ చేస్తున్నారు - పవన్ కల్యాన్

కాకినాడ ఏప్రిల్ 1: అధికార వైసీపీ విపక్షాలను టార్గెట్ చేస్తోంది, కావాలని దాడులు చేయిస్తోంది అంటూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆరోపించారు

నేడు కాకినాడకు వచ్చిన ఆయన ఏమన్నారంటే..”నన్ను కలిసే వారిలో కొన్ని కిరాయి మూకలు ఉంటున్నాయి. వారు సన్న బ్లేడ్లు తీసుకొచ్చి, నన్ను, సెక్యూరిటీ వాళ్లనూ కట్ చేస్తున్నారు” అని అన్నారు. ఆ తర్వాత మరో కామెంట్ కూడా చేశారు. “ప్రత్యర్థి పార్టీ పన్నాగాలు తెలుసు కాబట్టి మనం జాగ్రత్తగా ఉండాలి. అందుకే మనం ప్రోటోకాల్ పాటించాలి. నన్ను కలిసే వారందరితో ఫొటోలు దిగడానికి నేను సిద్ధం” అని పవన్ కళ్యాణ్ అన్నారు.

# సాగునీళ్లు లేక రైతులు ఆగమైపోతున్నా.. ప్రభుత్వానికి కనికరం లేదు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 1: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై దయాదాక్షిణ్యం లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నదని బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ధ్వజమెత్తారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని శ్రీరాజరాజేశ్వర జలాశయంలో నీళు లేక తేలిన శాబాష్‌పల్లె రోడ్డు, బీటలు వారిన భూమిని పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రైతులు సాగునీరు లేక తల్లడిల్లుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతులపై కాఠిన్యంగా వ్యవహరిస్తూ సాగునీరు ఇవ్వడం లేదని మండిపడ్డారు.

గోదావరిలో రోజురోజుకూ వేల క్యూసెక్కుల నీరు వృథాగా పోతూ సముద్రంలో కలిసిపోతుందన్నారు.


మేడిగడ్డ వద్ద రక్షణ చర్యలు చేపడితే రైతులకు ఈ విధమైన పరిస్థితి వచ్చేది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, ప్రాజెక్టులను గాలికి వదిలేసి అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తూ బీఆర్ఎస్‌పై అసత్య ఆరోపణలు చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ సర్కారు చేతగానితనం, అసమర్థత కారణంగానే మేడిగడ్డ దగ్గర ఉన్న వేల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతుందన్నారు. ఎండిన పంట పొలాలను సర్వే చేయించి ఎకరాకు రూ. 25 వేల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు బోయినపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ సత్తినేని భాగ్యలత మాధవ్, జిల్లా నాయకులు చెన్నాడి అమిత్‌కుమార్, వైస్ ఎంపీపీ నాగయ్య, మండలాధ్యక్షుడు కొండయ్య, నాయకులున్నారు.

# రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న.. 102 ఏళ్ల సుబేదార్ థాన్సియా మృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొని వీరోచితంగా పోరాడిన మాజీ సైనికుడు సుబేదార్ థాన్సియా మార్చి 31న మరణించారు. మిజోరమ్‌కు చెందిన ఆయన 102 ఏళ్ల వయసులో తుది శ్వాస విడిచారని ఇండియన్ ఆర్మీ తెలిపింది. కీలకమైన కోహిమా యుద్ధంలో సుబేదార్ థాన్సియా పోషించిన కీలక పాత్ర మిత్ర కూటమి దళాల విజయానికి దోహదపడిందని సీనియర్ ఆర్మీ అధికారి తెలిపారు. క్లిష్టమైన జెస్సామిలో ఆర్మీ బలగాల మోహరింపు సమయంలో 1వ అస్సాం రెజిమెంట్ వారసత్వాన్ని చాటడంలో ముఖ్య పాత్ర వహించారని ఆర్మీ అధికారి కొనియాడారు. భారత ఆర్మీ చరిత్రలో విజయ చిహ్నంగా ఆయన మిలిగిపోతారని అన్నారు.

కాగా, పదవీ విరమణ తర్వాత కూడా సమాజం, దేశం పట్ల అంకితభావం, స్ఫూర్తిని సుబేదార్ థాన్సియా కొనసాగించారని ఆర్మీ పేర్కొంది. తన అనుభవాలను తెలియజేయడంతోపాటు, విద్య, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఆయన చురుకుగా పాల్గొన్నట్లు వెల్లడించింది.

# ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 1:(నేటినిజం ప్రతినిధి): ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ రూరల్ మండలం పోశెట్టిపల్లి, నాగయ్యపల్లిలో ప్రభుత్వ విప్ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నియంతృత్వ పరిపాలనకు చరమ గీతం పాడుతూ ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో తోడ్పాటున అందించిన వేములవాడ నియోజకవర్గ ప్రజలతో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారన్నారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రం రాక ముందు ఉన్న సిలిండర్ ధర 10 సంవత్సరాల తర్వాత 500 కే గ్యాస్ సిలిండర్ అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ గొప్పతనం అన్నారు.

ప్రజలకు ఉపయోగపడేలా రాష్ట్రంలో మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. రైతు భరోసా పై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తుందని ఇప్పటివరకు 5 ఎకరా లోపు రైతు భరోసా ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం ఏప్రిల్ నాటికి రైతుబంధు ఇచ్చిందని కానీ ప్రస్తుత ప్రభుత్వం ముందుగానే రైతు భరోసా ఇస్తుందన్నారు.

గత పాలకులు ఎమ్మెల్యే పదవిని కేవలం వారి హోదాకు చిహ్నంగా వాడుకున్నారే తప్ప మన ప్రాంతం అభివృద్ధికి,ప్రజా సేవ కోసం కాదన్నారు.. గత తొమ్మిదిన్నర సంవత్సరములు అధికారంలో ఉండి మన ప్రాంతానికి చేసింది ఏం లేదన్నారు.. మల్రిపల్లి రిజర్వాయర్ ను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అందులో భాగంగా వేములవాడ నియోజకవర్గం నుండి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణానాన్ని అసెంబ్లీ పుస్తకంలో చేర్చారని గుర్తు చేశారు. త్వరలోనే మరిపెల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపడతామన్నారు. పార్టీలకతీతంగా,రాజకీయాలతో సంబంధం లేకుండా వేములవాడ నియోజకవర్గంలో పాటు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డిని పక్కా లోకల్.. ఎంపీగా గెలిపించండి : ఎమ్మెల్యే కృష్ణారావు

హైదరాబాద్, ఏప్రిల్ 1: మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో పోటీ చేస్తున్న జాతీయ పార్టీల నేతలు నాన్ లోకల్ అని.. పక్కా లోకల్ అయిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని ఆదరించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. సోమవారం పార్ల మెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులోని జీహెచ్ఎంసీ పార్కుతో పాటు పలు పార్కులలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారావు ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించిందని.. హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందిందన్నారు. కాలనీలు, బస్తీలలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి అంతరాయం లేని విద్యుత్ అవసరాలకు సరిపడా తాగునీటిని అందించామన్నారు. వేలాది కోట్లతో చేసిన అభివృద్ధి పనులు కండ్లముందే కనబడుతున్నాయని చెప్పారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్‌ను ఆదరించడం వల్లే భారీ మెజార్టీతో విజయం సాధించామన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి లక్ష్మారెడ్డికి భారీ మెజార్టీని అందించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పగుడాల శిరీషాబాబారావు, మందడి శ్రీనివాస్‌రావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బాబూరావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు, అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి...



కరీంనగర్, ఏప్రిల్ 1:(నేటినిజం ప్రతినిధి) రైతులెదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తిమ్మాపూర్ మండల బీజేపీ నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందించారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సుమారు నాల్గు నెలలు గడుస్తున్నా కూడా రైతులకిచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు.రెండు లక్షల రుణ మాఫీ తో పాటుగా,రైతు పెట్టుబడి సాయం,అలాగే వరి పంట కు 500 బోనస్ లాంటి హామీలను హామీలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ నేతృత్వం లో రైతుల సమస్యల పరిష్కారం కోసం కరీంనగర్ కలెక్టరెట్ ఎదురుగా మంగళవారం జరిగే రైతు దీక్ష కార్యక్రమంలో రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,పాశం రాఘవరెడ్డి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంది రాజేందర్ రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి,గర్రెపల్లి యాదగిరి గౌడ్ తదితరులు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

# విజయవాడలో జాతీయ పతాక ఆవిర్భావ దినోత్సవము



విజయవాడ, ఏప్రిల్ 1: 1921 వ సంవత్సరం మార్చ్ 31, ఏప్రిల్ 1 వ తేదీలలో ఆంధ్ర ప్రదేశ్ విజయవాడలోని గాంధీనగర్ ప్రాంగణంలో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహా సభలలో మన ఆంధ్రుడు శ్రీ పింగళి వెంకయ్య గారు తయారు చేసిన జండా గాంధీ గారి సమక్షంలో ఏకగ్రీవంగా ఆమోదించబడి నేటికీ దేశ దేశాలలో భారత దేశ గౌరవాన్ని చాటుతున్న మన జాతీయ జండా 103 సంవత్సరాలు పూర్తియైన సందర్భముగా ‘నేడు పురన్ శాంతి శీలా హోమ్స్ అపార్ట్మెంట్స్’ ఆవరణలో 103 వ “జాతీయ పతాక ఆవిర్భావ దినోత్సవము” జరుపుకోవడము ముదావహము. ఇది తెలుగువారందరూ మరియు ప్రతి భారతీయుడు గర్వించ తగ్గ తరుణము. ‘శ్రీ పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్’ హైదరాబాద్ మరియు ‘సీత అల్ ఇండియా రీసెర్చ్ అండ్ సోషల్ సర్వీసెస్’ న్యూ ఢిల్లీ సంయుక్తము గా నిర్వహించిన ఈ కార్యక్రమము చాలా ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త గౌరవనీయులు శ్రీమతి భారతీయం సత్యవాణి గారు, గౌరవ అతిధిలు శ్రీ శాస్త్రి గారు, శ్రీ పిల్లి బాలాజీ గారు, శ్రీ సుందర్ రావు గారు, శ్రీ రామకృష్ణ గారు జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ పింగళి వెంకయ్య గారి పటానికి పూలమాల అర్పించారు. గౌరవ అతిధిల ప్రస్థానం కార్యక్రమమునకు వన్నె తెచ్చింది. పలువురు మన జాతీయ జండా ఆవిర్భావం గురించి, శ్రీ పింగళి వెంకయ్య గారి గురించి మాట్లాడారు. సన్మానితుల సమక్షంలో కార్యక్రమము చాలా ఘనంగా జరిగిందని ‘సీత అల్ ఇండియా రీసెర్చ్ అండ్ సోషల్ సర్వీసెస్’ అధ్యక్షురాలు శ్రీమతి లంక సీత తెలియ జేశారు. చిన్నారుల పాడిన దేశభక్తి గీతాలు సభ్యులను ముగ్ధులు చేశాయి. జాతీయ గీతాన్ని ఆలపించడంతో కార్యక్రమము ముగిసినది.

# హాష్ ఆయిల్ ముఠా అరెస్ట్



హైదరాబాద్, ఏప్రిల్ 1:హాష్ ఆయిల్ విక్రయించేందుకు యత్నించిన ఓ ముఠాను బాలానగర్ ఎస్ఓటీ, మేడ్చల్ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి సుమారు రూ. 11 లక్షల విలువ చేసే హాష్ ఆయిల్‌తో పాటు ద్విచక్ర వాహనం, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మేడ్చల్ జోన్ ఇన్‌చార్జి డీసీపీ శ్రీనివాస్‌రావు వివరాలు వెల్లడించారు. ఏపీ విశాఖపట్నం ప్రాంతానికి చెందిన గొల్లు కుమారస్వామి(21) గత కొన్నేళ్ల కిందట నగరానికి వలస వచ్చి గండిమైసమ్మ ప్రాంతంలోని కోల్టాస్ ఫార్మా కంపెనీలో మెకానిక్‌గా పని చేస్తున్నాడు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బును సంపాదించాలనే అత్యాశతో మార్కెట్‌లో గంజాయి, హాష్ ఆయిల్‌కు డిమాండ్ ఉందని తెలుసుకున్నాడు.

ఈ రంగంలో గతంలో నేరస్థుడైన విశాఖపట్నంకు చెందిన తన స్నేహితుడైన కోడి అజయ్ కుమార్‌కు ఫోన్ చేసి తనకు హాష్ ఆయిల్ కావాలని, అందుకు తూనిలోని నాగేశ్వరరావు అలియాస్ నాగు నుంచి తీసుకురావాలని సూచించాడు. దీంతో అజయ్ తన మరో ఇద్దరు స్నేహితులైన లోకవరపు స్వామి, గణేశ్‌లతో కలిసి ఈ నెల 29న పల్సర్ బైక్‌కు నగరానికి దిగుమతి చేసుకున్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.